


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 184 | 12-08-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

పేజీ 2లో

**కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ**

ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు-ప్రారంభించారు.

## 'పార్లమెంట్ టు ఈసీ'

# ర్యాలీ ఉద్రిక్తం

- ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు

వివరాలు 2లో..

బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.



## సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

**ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



సిఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. వేసింది.

## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ భేటీ

**బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ**

తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకు పైగా సాగిన సమా వేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది.



వార్త 2లో

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ




- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ' ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు.

వార్త 2లో

## తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు: ఎమ్మెల్యే

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి వి క్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరి ంచిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవా దాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందిం చాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

- మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు
- స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

2

మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు.

## పెద్ద నిర్మాతలతో పోలిస్తే మాకు కష్టాలు ఎక్కువే

**మీడియా సమావేశంలో చిన్న నిర్మాత ఆవేదన**

హైదరాబాద్,

పెద్ద నిర్మాతలతో పోలిస్తే చిన్న నిర్మాతల కష్టాలు వేరని ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ పేర్కొన్నారు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచడంపై అభిప్రాయం వ్యక్తం చేశారు. సినీ కార్మికులకు 30 శాతం వేతనం పెంపు డిమాండ్‌పై టాలీవుడ్‌లో కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలువురు చిన్న నిర్మాతలు మీడియా సమావేశంలో పాల్గొని, తమ కష్టాలు వివరించారు. వంశీ నందిపాటి, బెన్నీ, అనురాగ్, చైతన్య, రాజేశ్ దండా, మధుర శ్రీధర్, శరత్ చంద్ర, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు ఎస్కేఎన్ మాట్లాడుతూ.. సినీ కార్మికులు 30 శాతం వేతనం పెంపు కోరుతున్నారు. మరి, థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? అలా చేస్తే 30 శాతం, 40 శాతం కాదు 50 శాతం పెంచుతాం. ఆర్థికంగా నిర్మాతలకు చాలా సమస్యలుంటాయి. 2022లో.. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఒప్పందం మేరకు.. 25 శాతం తగ్గించి ఇవ్వమని చిన్న నిర్మాతలకు ఫెడరేషన్ చెప్పింది. కానీ, ఆ రూల్‌ను యూనియన్లు పాటించట్లేదు. ప్రస్తుతం సినీ వ్యాపారం బాగోలేదు. ఓ ప్రాతిపదికన కాకుండా అందరికీ వేతనం పెంచి ఇవ్వాలంటే కష్టం. మేం పాన్ ఇండియా స్థాయి సినిమాలు నిర్మిం చడం లేదు. టికెట్ ధరల పెంపులాంటివి చిన్న నిర్మాతలకు వర్తించవు. మా కష్టాలు వేరని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

### కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**



ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014



నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్--÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు.









సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ భేటీ

### బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్**

తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తం

### ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

### ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

**హైదరాబాద్,**

సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

----

# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

### మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

### స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**కరీంనగర్,**

మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

### ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు

### తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు

### ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,**

దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దీవాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దీవాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.



# గర్భిణని మోసుకెళ్లిన భర్త

## మార్గమధ్యంలోనే ప్రసవం

**సంగారెడ్డి,**

సంగారెడ్డి జిల్లా నాగలగిద్ద మండలం మున్యా నాయక్ తండాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తండాకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గర్భిణి ఆసుపత్రికి నడుచుకుంటూ వెళుతూ.. మార్గమధ్యలో ప్రసవించింది. మున్యా తండాకు చెందిన కౌశిబాయి అనే మహిళ పురిటి నొప్పులతో ఇబ్బంది పడింది. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. తండా వరకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలోనే అంబులెన్స్‌ను నిలిపేశారు. ఆ పరిస్థితుల్లో ఆశా వర్కర్, కుటుంబ సభ్యుల సహాయంతో కౌశిబాయి భర్త ఆమెను తన భుజంపై మోస్తూ అంబులెన్స్ వరకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# పెద్దమనసు చాటుకున్న మంత్రి పెమ్మసాని

## వృద్ధుడిని సొంత వాహనంలో ఆస్పత్రికి తరలింపు

**గుంటూరు,**

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురై అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని తన కాన్వాయ్‌లోని వాహనంలో ఆస్పత్రికి తరలించారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు మీదుగా పెమ్మసాని కాన్వాయ్ మంగళగిరి వైపు వెళు తుండగా.. రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వృద్ధుడిని గుర్తించారు. వెంటనే కారు దిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న వృద్ధుడి వద్దకు వెళ్లారు. ఘటన వివరాలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. చిన్న వడ్లపూడికి చెందిన యేళ్ల వెంకటేశ్వరరావు అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఓ లారీ ఢీకొట్టడంతో ఆయన చేయికి తీవ్ర గాయమైంది. గాయపడ్డ వృద్ధుడి చేతికి పెమ్మసాని కట్టు– కట్టారు. అనంతరం కాన్వాయ్‌లోని వాహనంలో ఆ వృద్ధుడిని చికిత్స నిమిత్తం మంగళగిరిలోని ఆస్పత్రికి తరలించారు.

# బాబుకు కరెంట్ షాక్ ఖాయం

## స్మార్ట్ మీటర్లపై నారాయణ విమర్శలు

**తిరుపతి,**

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన చంద్రబాబుకు గట్టి షాక్ తగిలింది.. ఆ తర్వాత ఆయన ఓటమి పాలయ్యారు.. అయితే, మరోసారి చంద్రబాబుకు కరెంట్ షాక్ కొట్టడం ఖాయం అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. విద్యుత్ మీటర్ల పై ఫైర్ అయ్యారు.. డబుల్ ఇంజన్ గవర్నమెంట్ వచ్చినా పాత వైసీపీ ప్రభుత్వం విధానాలే అవలంభిస్తుందని విమర్శించారు.. స్మార్ట్ మీటర్లు బిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది.. అదానీ కంపెనీతో పాటు–గా మరో మూడు కంపెనీలకు దేశ వ్యాప్తంగా విద్యుత్ సంస్థను అప్పగించారు .. స్మార్ట్ మీటర్లు.. ప్రజల మెడకు ఉరితాడు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 63 కేవీ 1 లక్ష 6 వేలకు విక్రయించాల్సి ఉంటే.. ఆ కంపెనీ 2 లక్షలకు విక్రయిస్తుందని దుయ్యబట్టారు నారాయ.. ఇలా ప్రతి వాటిపై భారీగా రేట్లు– పెట్టి రైతులపై పెను భారం మోపుతున్నారని మండిపడ్డారు.. విద్యుత్ సంస్కరణలు తెస్తే ఒకసారి చంద్రబాబుకు షాక్ తగిలింది.. మళ్లీ ఇప్పుడు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు.. మళ్లీ చంద్రబాబుకు కరెంటు– షాక్ కొట్టడం ఖాయం అని హెచ్చరించారు.

# లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం

## ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,**

కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం–1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను (నం.2) బిల్లు–2025ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఈ బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపించింది. కమిటీ– ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. దానికి అనుగుణంగా నవీకరించి మరోసారి లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. అదేవిధంగా టాక్సేషన్ చట్టాల (సవరణ) బిల్లునూ ప్రవేశపెట్టింది. సెలెక్ట్ కమిటీ–సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు– కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు– కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

# వాతావరణ శాఖ హెచ్చరికలు

## అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

**అమరావతి,**

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ... సోమవారం ఉదయం జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణశాఖ అధికారులతో హోం మంత్రి అనిత సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదకర హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు– చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి అనిత కోరారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

# ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

## మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

## ఐటి కార్డు చూపి నిర్దేశిత బస్సుల్లో ప్రయాణం

## ఆగ్ట 15 నుంచి ప్రాంభం కానున్న పథకం




**అమరావతి,**

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ఒక్కో హామీని అమలు చేస్తూ వస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందుబాటు–లోకి రానుంది... ఇక, స్త్రీ శక్తి స్కీమ్ ఆగస్టు 15 నుంచి ప్రారంభంపై ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు. అల్ట్రా పల్లె వెలుగు... సిటీ– ఆర్డినరీ.. మెట్రో.. ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణం చెయ్యచ్చు. ఆంధ్రప్రదేశ్ నివాసులైన మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు – ఐడీ ప్రూఫ్‌తో ఉచిత ప్రయాణానికి అర్హులు.. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు ఈ స్కీమ వర్తించదు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసీ బస్సులకు ఈ స్కీమ్ నుంచి మినహాయింపు ఇచ్చారు.. స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు– ప్రభుత్వం వెల్లడించింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.తిరుమల–తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు– చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు– చేయనున్నారు.. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.. అర్హులైన ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు– జారీ చేయనుండగా.. ఆ ఖర్చును ఆర్టీసికి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుంది ... రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడి కైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.. రాష్ట్రం వ్యాప్తంగా 8,459 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం కేటాయించారు. ఏడాదికి ఈ పథకం అమలు వలన కోసం రూ.1,950 కోట్లు– కేటాయించ నుంది ప్రభుత్వం.. ఇక, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు.. కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చించి.. ఆమోదం తెలిపారు.. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు– మొదలు అయ్యాయి.. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు.. గుర్తింపు కార్డు మాత్రం ప్రయాణ సమయంలో చూపించాలి.. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్ కార్డు.. పాన్ కార్డు కొన్ని గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటు–ందని స్పష్టం చేశారు.. ఈ పథకం అమలు కోసం మొత్తం ఏపీఎస్ ఆర్టీసీకి 11,500 బస్సులు ఉండగా.. 8,459 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది.. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.. ఈ ఏడాదికి ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,950 కోట్లు– నిధులు ఖర్చు చేయనుంది.. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కొత్తగా 700 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసింది.. వచ్చే రెండేళ్లలో మరో 1400 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.. అలాగే అవసరమైన సిబ్బందిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇప్పటి వరకు పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు– చేస్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంపై ఉత్తర్వులు జారీ చేసింది..

# పాక్ ఆర్మీ చీఫ్ అణు ప్రేలాపనలు

## పాక్ కుతంత్రాలను ప్రపంచం గమనిస్తోంది

## తిప్పి కొట్టిన భారత విదేశాంగ శాఖ



**న్యూఢిల్లీ,**

అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడి క్రమంలో ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధా లపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర మూకాలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం అని విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా.. వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాక్‌లోప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంతో పాటు– ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఎ÷–లోరిడాలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్.. భారత్‌పై మరోసారి నోరుపారేసు కున్నారు. తమది అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో న్యూఢిల్లీ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే.. తమతో పాటు– సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ ప్రేలాపనలు చేశారు. కాగా.. మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అగ్రరాజ్యంలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే తమతో పాటు సగం ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తామంటూ తన అధికారిక పర్యటనలో ప్రకటించటం ప్రకంపనలు సృష్టిస్తోంది. విచక్షణ లేకుండా నోటికి వచ్చినట్లు– వ్యాఖ్యలు చేయటం ప్రపంచ భద్రతకు ముప్పని మునీర్ వ్యాఖ్యలను మాజీ భారత ఆర్మీ మేజర్ జనరల్ జిడి బక్షి ఖండించారు . పిచ్చెక్కిన మునీర్ అణుదాడి చేస్తామంటూ బెదిరించటాన్ని బక్షి కొట్టిపడేశారు. అలాగే సిందు నదిపై నిర్మించే డ్యామ్ మిసైళ్లతో కూల్చేస్తామంటూ డప్పాలు బాదటం ఆయనను మరోసారి నవ్వులపాలు చేస్తోంది. ఇటీవల మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ మిస్సైళ్లను భారత భద్రతా వ్యవస్థలు కూల్చేసిన విషయాన్ని మునీర్ మర్చిపోయారని అన్నారు బక్షి. సిందూర్ సమయంలో పాక్ మూడు బ్యాలెస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించగా 100 శాతం వాటిని భారత్ అడ్డుకుందని అన్నారు. అలాగే పాక్ పంపిన వెయ్యి డ్రోన్లలో 90 శాతం నిరోధించబడ్డాయని బక్షి చెప్పారు. 3వ అణు యుగంలో ఇంటిగ్రే–టె–డ్ ఆఉ వ్యవస్థల పూర్తి సామర్థం పాకిస్తాన్ వంటి చిన్న దేశాలు కలిగి ఉన్న అణ్వాయుధ స్థావరాలను మట్టికరిపిస్తాయని అన్నారు బక్షి. ఈ పిచ్చి ముల్లా సగం ప్రపంచాన్ని తనతో తీసుకెళ్లకుండా అమెరికా నిరోధించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ జనరల్ బక్షి పిలుపునిచ్చారు. మునీర్ ప్రసంగం కాశ్మీర్ పై పెరుగుతున్న శత్రుత్వానికి అద్దం పడుతోంది. ఇంత నిర్లక్ష్యంగా ఒక దేశ ఆర్మీ చీఫ్ మాట్లాడటాన్ని భారత్ కూడా ఖండిస్తోంది. విదేశాలను బెదిరించటానికి పాక్ ఎప్పుడు పాత న్యూక్లియర్ దాడి పాడటాన్ని ప్రపంచ నేతలు కూడా తప్పుపడుతున్నారు. ఇదంతా చూస్తుంటే మునీర్ అమెరికా పర్యటనను మీడియా కవరేజ్ కోసం కారుకూతలు కూస్తున్నాడా అనే అనుమానాలను కూడా కొందరు సోషల్ మీడియాలో పంచుకుంటు–న్నారు.

# వచ్చే మూడురోజులు భారీ వర్షాలు

## హెచ్చరి÷– జారీ చేసిన భారత వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,**

దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ–, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ–ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34–36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26–28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32–35శాతం. రాత్రి 24–27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాదా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు–తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు– 40–50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30–40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా ఆగస్టు 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఒఃఉ హెచ్చరించింది. ఆగస్టు 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు– ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# వరదను వదిలి బురద రాజకీయం

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుటిల రాజకీయాలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. లక్షల క్యూసెక్కుల వరదను సైతం తట్టుకొని నిలబడి, తెలంగాణ ప్రజల బతుకులను నిలబెడుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టును కూల్చేందుకు హస్తం పాలకులు చేస్తున్న కుట్రలు కుల్లి కంపు కొడుతున్నాయి. కమిటీల మీద కమిటీలు, కమిషన్ల మీద కమిషన్లు వేస్తూ కొండను తవ్వి ఎలుకను అయినా పట్టుకోలేకపోయామని తెగ బాధ పడిపోతున్న హస్తం ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకున్నది. కరువు నేలపై సిరులు పండించిన ప్రాజెక్టును పండబెట్టేందుకు, తెలంగాణను ఎండబెట్టేందుకు పాలకులు చేస్తున్న కుతంత్రాల సాగును చూసి సాగుదారులు సలసల మరిగిపోతున్నారు. గోదావరి వరదను వదిలి బురద రాజకీయాలు చేస్తూ కరువును ఆహ్వానిస్తున్న తీరుపై కర్షకులు కన్నెర్ర జేస్తున్నారు.ఒకప్పటి నా తెలంగాణ కరువుకు కేరాఫ్ అడ్రస్, వలస పాలకుల పాపాలకు చితికిపోయి చితికి చేరే అన్నదాతలకు శాశ్వత చిరునామా. తలాపున గోదారి పారుతున్నా గొంతు తడారని దుస్థితి. ఆరు దశాబ్దాల పాటు మనపై అధికారం చెలాయించిన వలస పాలకులు రోత చేశారే తప్ప, మన రాత మార్చలేదు. మనల్ని గోసపుచ్చారే తప్ప, మన గోడు తీర్చలేదు. పంటలు పండక, కడుపులు నిండక, డొక్కలు ఎండిన తెలంగాణ బిడ్డలకు కాటికి దారులు వేశారే తప్ప, కన్నీళ్లు తుడవలేదు. మన దుఃఖంతో నిండి పరుగులు పెడుతున్న గోదారికి అడ్డుకట్ట వెయ్యలేదు కానీ, వాళ్లు మాత్రం ఆనకట్టలు కట్టుకున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనే ఉద్యమనేత కేసీఆర్ నీళ్లను ఒక ఉద్యమ నినాదంగా మలిచారు. మన నరనరాన పారించారు. మన కన్నీళ్లనే నీళ్లుగా తలచి తెలంగాణ ఉద్యమ సాగు చేశారు.క'నీళ్ల' సాగుబడితో వచ్చిన దిగుబడి మన తెలంగాణ. కాబట్టి, స్వరాష్ట్రంలో నీళ్లను తొలి ప్రాధాన్య అంశంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన తొలి రోజు నుంచే గంగమ్మను దివి నుంచి భువికి తేవాలని సంకల్పించారు. అభినవ భగీరథుడి అవతారమెత్తారు. నిత్యం మేధోమథనం చేసి, రేయింబవళ్లు శ్రమించి గంగమ్మను నెత్తిన మోస్తున్న కాళేశ్వరుడి పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. గోదారమ్మను తెలంగాణ తల్లి ఒడికి చేర్చారు. పాతాళంలో పారుతున్న గోదారికి తెలంగాణకు దారి చూపించారు. ఆ గోదారమ్మ రాకతోనే తెలంగాణ ఇంట సిరుల పంట పండింది. అట్లాంటి ప్రాజెక్టుపైనే నేడు కాంగ్రెస్ పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఆరోపణల అబాంఢాలు వేసి కూలగొట్టాలని చూస్తున్నారు. పచ్చని తెలంగాణ మోడుబారేలా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. అందులో భాగంగానే కమిషన్ పేరు చెప్పుకొని, పనికిరాని కాగితాలను ముందటేసుకొని కారుకూతలు కూస్తున్నారు. తెలంగాణను నిలబెట్టిన ప్రాజెక్టును పడగొట్టాలని కాంగ్రెస్ సర్కారు టక్కు టమార విద్యలన్నీ ప్రదర్శిస్తున్నది. లక్షల ఎకరాల బీడు భూమి గొంతు తడిపిన ప్రాజెక్టుపై, కోట్ల మందికి అన్నం పెట్టిన ప్రాజెక్టుపై ఎన్నో కమిటీలు, కమిషన్లు వేస్తున్నది. ఇప్పటి ఘోష్ కమిషన్ మాత్రమే కాదు, గతంలో అనేక కమిటీలు కాళేశ్వరాన్ని కదిలించలేక చతికిల పడ్డాయి. మేడిగడ్డ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) హడావుడిగా పరుగులు పెడుతూ తెలంగాణలో వాలింది. కేసీఆర్‌పై బట్టకాల్చి మీద వేసేందుకు మేడిగడ్డ ఏడవ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పర్రెల మధ్య పుర్రెలు పెట్టి వెతికింది. వాళ్లకేం కానరాకపోవడంతో నిందలేసి వెళ్తూ వెళ్తూ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నైపుణ్యం లేని నిపుణుల కమిటీని వేసింది. దారినపోయే దానయ్య చెప్పే కాకమ్మ కబుర్లు చెబుతూ ఆ కమిటీ ఒక నివేదిక ఇచ్చింది. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు ఆ నివేదికలో ఏముందో భూతద్దం పెట్టి వెతకాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో ఒక కమిటీ, ఇతర నిపుణులతో మరో కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిం ది. ఆ కమిటీలు ఏం చెప్పాయో ఇప్పటికీ తెలువదు. అదీ చాలాదన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సర్కారు మరో విచారణ చేయించింది. అయినా సంతృప్తి పడని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను పీల్చి పిప్పి చేసి తమకు కావలసిన కట్టు కథలు తయారు చేసి ఇచ్చేందుకు అధికారుల కమిటీని వేసింది. ఆ కమిటీ కూడా నివేదిక ఇచ్చేసింది. ఒక్క ప్రాజెక్టు కోసం పదుల సంఖ్యలో కమిటీలు, కమిషన్లు. అయినా ఒక్క కమిటీ కూడా పర్రెలను పూడ్చే మార్గం చెప్పలే. బాగు చేయాలన్న బుద్ధి సర్కారుకు లేనప్పుడు.. కమిటీలకు ఎక్కడి నుంచి వస్తుంది? అయినా ఈ కమిటీలన్నీ వేసింది.. బురద జల్లేందుకే తప్ప, మరమ్మతుల మార్గం చూపడానికి కాదు కదా? ప్రమాదం జరిగింది ఒక్క మేడిగడ్డ ప్రాజెక్టులో మాత్రమే. అందులోనూ ఏడవ బ్లాక్‌లోనే. ఏడో బ్లాక్‌లో ఒకటో, రెండో పిల్లర్‌లు మాత్రమే కుంగిపోయాయి. ఇంకా సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు మహా కట్టడాల వలె నిలబడే ఉన్నాయి. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 203 కిలోమీటర్ల పొడవైన టన్నెల్, వందల కిలోమీటర్ల పొడవైన కాలువలు, 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 240 టీఎంసీల నీటిని తోడే సౌలభ్యం. ఇదీ సమగ్రంగా కాళేశ్వరం స్వరూపం. కాళేశ్వరం రూపుదిద్దుకున్నాకే ఎస్సారెస్పీ ప్రాజెక్టు బతికి బట్టకట్టి నల్లగొండ, సూర్యాపేట చివరి అంచులకు పరుగులు పెట్టింది. కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, అన్నపూర్ణ, రంగనాయకసాగర్.. ఇలా ఎన్నో రిజర్వాయర్లు తెలంగాణ తల్లికి జలహారతి పట్టాయి. ఒక బ్యారేజీకి చిన్న ప్రమాదం జరిగినంత మాత్రాన ప్రాజెక్టు మొత్తం పనికి రాకుండా పోతుందా? మేడిగడ్డకు జరిగిన ప్రమాదం మహాసముద్రంలోని ఒక నీటి బిందువు లాంటిది. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంధమల్లకు శంకుస్థాపన చేయలేదా? మల్లన్నసాగర్ నీళ్లతో మూసీ మురికిని కడుగుతానని ప్రగల్భాలు పలకలేదా? ఇవన్నీ కాళేశ్వరం ఫలాలు కావా? ఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్‌హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి. పంటలు పండుతాయి.



కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది నీళ్లను ఎత్తిపోయలేదు. వర్షాకాలంలో సమృద్ధిగా వాన పడటంతో నీళ్లు సరిపోయాయి. కానీ, యాసంగికి వచ్చేసరికి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ యేడు వర్షాలు కూడా లేవు. ఆగస్టులోనే పంటలు ఎండిపోతున్నాయి. చాలా చోట్ల విత్తిన విత్తు భూమిలోనే మాడిపోతున్నాయి. ఇప్పుడు కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను ఎత్తిపోసి చెరువులు నింపకపోతే రాబోయే రోజుల్లో దుర్భర పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. నీళ్లున్నప్పుడే దారి మళ్లించాలి. లేకపోతే ఆ నీళ్ల కోసం రాష్ట్రాలతో కాదు, మనలో మనమే కొట్లాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బురద రాజకీయాలు మాని, ప్రాణహిత వరదను తెలంగాణ భూములకు మళ్లించాలి. ఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి.

# త్వరలో కొత్త భవన నిర్మాణ నిబంధనలు

## అధ్యయనానికి కన్సల్టెన్సీ నియామకం

## మూడు నెలల్లో ప్రభుత్వానికి నివేదిక



హైదరాబాద్,

రాష్ట్రంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నిర్మాణ కార్యకలాపాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త భవన నిర్మాణ నిబంధనలను రూపొందించేందుకు కసరత్తును ప్రారంభించింది. హెచ్‌ఎండీఏ కమిషనర్ ఛైర్మన్‌గా ఇప్పటికే ఏర్పాటైన కమిటీ ఓ కన్సల్టెన్సీని సెలక్ట్ చేసింది. మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతోపాటు సింగపూర్, జర్మనీ లాంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయించాలని ఆదేశాలిచ్చింది. అక్కడి భవన నిబంధనలను పరిశీలించి మూడు నెలల్లో ప్రభుత్వానికి కన్సల్టెన్సీ రిపోర్ట్?ను ఇవ్వనుంది.ప్రస్తుతం 2012లో జారీ చేసిన జీ.వో.168 ఉత్తర్వులోని రూల్స్ అమల్లో ఉన్నాయి. వాటికి కాలానుగుణంగా ప్రభుత్వాలు పలు సవరణలు చేశాయి. వీటివల్ల లాభంతో పాటు సమస్యలూ ఉత్పన్నమవుతున్నాయని ప్రణాళిక విభాగం చెబుతోంది. అదే సమయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ 2016లో నిర్మాణ అనుమతులకు కొత్త చట్టాలను కూడా తీసుకొచ్చింది. వాటిని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.జీహెచ్ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్), హెచ్‌ఎండీఏ పరిధిలో ఇప్పటికే సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, హుడా లాంటి పలు రకాల మాస్టర్‌ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. కొన్నిచోట్ల ఇళ్లకు, వ్యాపార కేంద్రాలకు కలిపి నిర్మాణ అనుమతులివ్వడం, ఇతర జోన్లకు ఆ నిబంధన వర్తించకపోవడం, హెచ్‌ఎండీఏ పరిధిలోని ఇళ్ల నిర్మాణంతో కలిపి లేఅవుట్‌కు జారీ చేస్తున్న అనుమతుల వల్ల ఎదురయ్యే సమస్యలకు కొత్త నిబంధనల్లో పరిష్కారం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. కన్సల్టెన్సీ నిపుణుల సిఫార్సుల ఆధారంగా ఏడాది చివరికి నిర్మాణ అనుమతులు-2025' అందుబాటులోకి వస్తాయని ప్రణాళిక విభాగం తెలిపింది.హైదరాబాద్? నగరానికి వచ్చే ముప్పై ఏళ్ల కాలానికి సంబంధించిన హెచ్?ఎండీఏ ఆధ్వర్యంలో మెగా మాస్టర్? ప్లాన్? సిద్ధమవ్వనుంది. ఇందులో భాగంగా కీలకమైన మూడు అంశాలపై హెచ్?ఎండీఏ దృష్టి సారించనుంది. కన్సల్టెన్సీల ఎంపిక కోసం ఈ నెలలోనే ఆసక్తి వ్యక్తీకరణ కోసం నోటిఫికేషన్?ను విడుదల చేయనున్నారు. ఈ మేరకు గ్లోబల్? స్థాయిలో పేరున్నటువంటి సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించనున్నారు. ఇప్పటికే మాస్టర్?ప్లాన్?లో ముఖ్యమైన కాంప్రహెన్సివ్? మొబిలిటీ ప్లాన్?(సీఎంపీ), ఎకనమిక్? డెవలప్?మెంట్? ప్లాన్?(ఎకనమిక్ డెవలప్?మెంట్ ప్లాన్), గ్రీన్? బ్లూ ఇన్?ఫ్రాస్ట్రక్చర్? ప్లాన్?(జీబీఈపీ)పై అధ్యయనాలు జరుగుతున్నాయి.త్వరలో ఇందుకు సంబంధించిన రిపోర్ట్?లు అందనున్నాయి. వీటి ఆధారంగానే ప్రధాన మెగా మాస్టర్?ప్లాన్?కు హెచ్?ఎండీఏ శ్రీకారం చుట్టనుంది. హైదరాబాద్? మహానగరంలో రానున్న కాలంలో ప్రజా రవాణా పరిస్థితి తెలుసుకోవడానికి సీఎంపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. అలాగే ఎకనామిక్? డెలవప్?మెంట్ ప్లాన్?లో ఉపాధి అవకాశాలు, ప్రజల ఆదాయ మార్గాలను తెలుసుకుంటున్నారు. నగరంలో నీటి వనరులు, చెరువులు, అడవుల రక్షణ తదితర వాటిపై జీబీఈపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. వీటి ఆధారంగా ప్రధాన మాస్టర్? ప్లాన్? రూపకల్పనకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు చేయనున్నారు. ప్రస్తుతానికి మహానగరంలో 5 రకాల మాస్టర్?ప్లాన్?లు అందుబాటులో ఉండగా వీటిని మెగా మాస్టర్?ప్లాన్?లో మిళితం చేసి ఒకటే అందుబాటులోకి రానుంది.

# మేం లేకుండా శాంత చర్చలా?

## రష్యాతో ఎటువంటి రాజీలు చేయబోం

## ట్రంప్, పుతిన్ భేటీపై జెలెన్స్కీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరగనున్న శిఖరాగ్ర సమావేశాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ శనివారం తీవ్రంగా వ్యతిరేకించారు. ఉక్రెయిన్ ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కుదిరిన ఏదైనా ఒప్పందం అసమర్థమైనది, ప్రమాదకరమైనది అని అన్నారు. ఈ శుక్రవారం అలాస్కాలో జరగనున్న ఈ సమావేశం ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే దిశగా ఒక సంభావ్య అడుగుగా అభివర్ణించబడుతోంది. అయితే అమెరికా, రష్యా మధ్య ద్వైపాక్షిక చర్చల ద్వారా మాత్రమే శాంతిని సాధించవచ్చనే భావనను జెలెన్స్కీ ఖండించారు.తన అధికారిక టెలిగ్రామ్ ఖాతాకు పోస్ట్ చేసిన సందేశంలో ఉక్రేనియన్ నాయకుడు తన రాజ్యాంగం ద్వారా రక్షించబడిన దేశ ప్రాదేశిక సార్వభౌమాధికారం చర్చలకు అర్థమైనది కాదని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ రష్యాకు తాను చేసిన పనికి ఎటువంటి అవార్డులు ఇవ్వదు అని జెలెన్స్కీ అన్నారు. ఉక్రేనియన్లు తమ భూమిని ఆక్రమణదారునికి ఇవ్వరు. ఉక్రెయిన్ లేని ఏవైనా పరిష్కారాలు అదే సమయంలో శాంతికి వ్యతిరేకంగా పరిష్కారాలు. అవి ఏమీ తీసుకురాలేవు. ఇవి నిర్జీవ పరిష్కారాలు అవి ఎప్పటికీ పనిచేయవు అని పేర్కొన్నారు. జెలెన్స్కీ వ్యాఖ్యలు ఉక్రెయిన్, యూరప్‌లో పెరుగుతున్న ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఉక్రెయిన్‌ను పక్కనపెట్టి శాంతి ప్రక్రియను ఉక్రెయిన్, యూరోపియన్ ప్రయోజనాల నుండి దూరం చేయగలదని ఆందోళన చెందుతున్నారు. జెలెన్స్కీతో సంప్రదించే ముందు పుతిన్‌తో కలవాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఆ ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది.

# ఆగస్ట్ 15న అలస్కాలో భేటీ కానున్న ట్రంప్, పుతిన్

## అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య కీలక సమావేశం

## ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై చర్చించే అవకాశం

## భేటీని స్వాగతించిన భారత విదేశాంగ శాఖ

## భారత్‌కు సుంకాల ఊరట లభించే అవకాశం

న్యూఢిల్లీ,

**ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఆగస్ట్ 15న అలస్కాలో ఈ భేటీ జరగనున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. గత కొంతకాలంగా ఉద్రిక్తంగా ఉన్న ఉక్రెయిన్ యుద్ధానికి ఈ సమావేశం ఒక ముగింపు పలుకుతుందని ప్రపంచ దేశాలు ఆశిస్తున్నాయి. గత మూడు రోజులుగా చోటుచేసుకున్న వేగవంతమైన పరిణామాల అనంతరం ఈ భేటీ ఖరారైంది.**

"ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమావేశం ఆగస్ట్ 15, శుక్రవారం నాడు అలస్కాలో జరుగుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. ఈ సమావేశం భారత్‌కు కూడా ఎంతో కీలకం కానుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాషింగ్టన్, భారత్‌పై విధించిన 25 శాతం అదనపు సుంకాల భవిష్యత్తు ఈ భేటీతో తేలే అవకాశం ఉంది. ఈ పరిణామాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా, రష్యా మధ్య కుదిరిన ఈ అవగాహనను అభినందిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ సమావేశం ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి, శాంతికి అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ అనేకసార్లు చెప్పినట్లుగా 'ఇది యుద్ధాల యుగం కాదు'" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. శిఖరాగ్ర సమావేశానికి ముందు రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీతో శుక్రవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ అంశంపై అమెరికాతో జరిగిన చర్చల వివరాలను ఆయన మోదీకి వివరించారు. భారత్-రష్యా మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం దృష్ట్యా, అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్‌తో జరిగిన సమావేశంలోని కీలక అంశాలను పుతిన్ పంచుకున్నారని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పుతిన్ అందించిన వివరాలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ, వివాదానికి శాంతియుత పరిష్కారం కనుగొనాలన్నదే భారత్ స్థిరమైన వైఖరి అని పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్, పుతిన్‌తో మాస్కోలో జరిపిన చర్చలే పునాది వేశాయి. ఈ చర్చల అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, పుతిన్‌తో సానుకూల చర్చలు జరిగాయని, శాంతి నెలకొనేందుకు మంచి అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇరు దేశాల ప్రయోజనాల కోసం కొన్ని భూభాగాల మార్పిడి కూడా ఉండొచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## యశస్వి జైస్వాల్ మరో వీరేంద్ర సెహ్వాగ్

### జైస్వాల్ బ్యాటింగ్ తీరు అందరి దృష్టిని ఆకర్షించింది

### ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్

భారత టెస్ట్ జట్టు ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఇటీవల రెండు సెంచరీలతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా ఇంగ్లండ్ జట్టుతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో జైస్వాల్ బ్యాటింగ్ తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ అద్భుతమైన ఆటతీరుకు గానూ యశస్వి జైస్వాల్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ యశస్వి జైస్వాల్‌ను ఎంతగానో ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ.. యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ చూసినప్పుడు తనకు వీరేంద్ర సెహ్వాగ్ గుర్తుకు వస్తారని అన్నారు.భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో భాగంగా.. ఐదో టెస్ట్ మ్యాచ్‌ను మైఖేల్ క్లార్క్ సమీక్షిస్తూ యశస్వి జైస్వాల్‌ను అభినందించారు. ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశారు. ఈ ఇన్నింగ్స్‌తో టీమిండియా ఇంగ్లండ జట్టు ముందు 374 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 6 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ విజయంపై మైఖేల్ క్లార్క్ మాట్లాడుతూ.. “మొదటి రోజు పిచ్ చూసిన తర్వాత ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు జరుగుతుందని ఎవరూ ఊహించి ఉండరు. మొదటి ఇన్నింగ్స్‌లో రెండు




జట్లు కూడా మంచి స్కోరు సాధించడానికి చాలా కష్టపడ్డాయి.” అని అన్నారు.మైఖేల్ క్లార్క్ ఇంకా మాట్లాడుతూ.. “మొదటి ఇన్నింగ్స్‌లో పిచ్ చాలా పచ్చగా ఉంది. కానీ రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించడం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ పరిస్థితులు మెరుగయ్యాయి. కానీ యశస్వి జైస్వాల్ ఆడిన తీరు అద్భుతం. రాబోయే కాలంలో అతను ఒక సూపర్ స్టార్ అవుతాడని నేను భావిస్తున్నాను. క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధిస్తాడు. జైస్వాల్ బ్యాటింగ్ నాకు వీరేంద్ర సెహ్వాగ్‌ను గుర్తు చేస్తుంది.” అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నారు.సెహ్వాగ్ బ్యాటింగ్‌ను గుర్తుచేసుకుంటూ మైఖేల్ క్లార్క్ మాట్లాడుతూ.. “వీరేంద్ర సెహ్వాగ్ క్రీజులో ఉన్నప్పుడు అతడిని ఆపడం అసాధ్యం. ఇప్పుడు యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో కూడా అలాంటి మెరుపులు కనిపిస్తున్నాయి. అతను ఒక అద్భుతమైన ఆటగాడు, చాలా ప్రతిభావంతుడు” అని మైఖేల్ క్లార్క్ ప్రశంసించారు.




## ట్రావిస్ హెడ్ మా జట్టుకు ఓపెనర్‌గా ఉంటాడు

### ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్




టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభం కావడానికి సుమారు ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ ఆస్ట్రేలియా జట్టు ఇప్పటి నుంచే తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్ ఒక కీలకమైన ప్రకటన చేశారు. రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా తరఫున ఓపెనర్‌గా ఎవరు బరిలోకి దిగుతారనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత డేవిడ్ వార్నర్ రిటైర్ కావడంతో అతని స్థానంలో ఓపెనింగ్ బ్యాటర్‌గా ఎవరు వస్తారని విషయంపై చాలా చర్చ జరిగింది. డేవిడ్ వార్నర్ స్థానంలో మాథ్యూ షార్ట్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, జేక్ ఫ్రేజర్ వంటి ఆటగాళ్లను ప్రయత్నించినా, ఎవరూ కూడా




డేవిడ్ వార్నర్ స్థాయిలో ప్రభావం చూపలేకపోయారు. ఈ నేపథ్యంలో మిచెల్ మార్ష్ మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ప్రపంచ కప్‌లో ట్రావిస్ హెడ్ మా జట్టుకు ఓపెనర్‌గా ఉంటాడని స్పష్టం చేశారు. “మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం, మా మధ్య మంచి అవగాహన ఉంది. కాబట్టి, మా ఓపెనింగ్ కాంబినేషన్ అతనితోనే మొదలవుతుంది” అని ఆయన తెలిపారు.మిచెల్ మార్ష్ ఇటీవల వెస్టిండీస్ జట్టుపై కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించిన టిమ్ డేవిడ్ గురించి కూడా మాట్లాడారు. “టిమ్ డేవిడ్ బ్యాటింగ్ గురించి మేము చర్చించుకున్నాం. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో అతను రెగ్యులర్‌గా ముందే బ్యాటింగ్‌కు వచ్చాడు. మిచెల్ మార్ష్ ఎంత ఎక్కువ బంతులు ఎదుర్కొంటే, అంత ఎక్కువ మ్యాచ్‌లలో మనల్ని గెలిపిస్తాడని ఆశిస్తున్నాను” అని మిచెల్ మార్ష్ పేర్కొన్నారు.ఆస్ట్రేలియా జట్టు ఆగస్టు 10 నుండి దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం లభించింది.




## సాయి సుదర్శన్‌పై అభిమన్యు తండ్రి తీవ్ర విమర్శలు

గత నాలుగేళ్లుగా భారత టెస్టు జట్టులో ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం లభించకపోవడంపై బెంగాల్ క్రికెటర్ అభిమన్యు ఈశ్వరన్ తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో జట్టులో చోటు దొరికినప్పటికీ తుది జట్టులో అవకాశం దక్కలేదు. అయితే సాయి సుదర్శన్‌కు అవకాశం కల్పించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడం క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. రంగనాథన్ ఈశ్వరన్ ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టీమ్ సెలక్షన్ విధానాన్ని ప్రశ్నిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రంగనాథన్ ఈశ్వరన్ తన ఇంటర్వ్యూలో సాయి సుదర్శన్ ప్రదర్శనను గణాంకాలతో సహా విమర్శించారు. ఆయన మాట్లాడుతూ.. “మూడో స్థానంలో నా కొడుకుకు ఆడించి ఉండవచ్చు. సాయి సుదర్శన్‌పై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి కోపం లేదు. కానీ అతను సాధించిన పరుగులు ఎన్ని? 0, 31, 0, 61... ఈ స్కోర్లకు బదులుగా, నా కొడుకు అభిమన్యుకు



అవకాశం ఇచ్చి ఉండవచ్చు” అని అభిమన్యు తండ్రి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా తన కొడుకు అభిమన్యుకు ఉన్న అనుభవాన్ని ప్రస్తావించారు. “నా కొడుకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వంటి ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై 30% మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. ఎక్కువసేపు క్రీజులో నిలిచి ఇన్నింగ్స్‌ను నిర్మించగల ఆటగాడు అభిమన్యు అని అతని దేశవాళీ రికార్డులే చెబుతాయి” అని ఆయన ఘాటుగా వివరించారు. సాయి సుదర్శన్‌తో పాటు జట్టులో ఆడిన కరుణ్ నాయర్ ఎంపికను కూడా రంగనాథన్ ఈశ్వరన్ ప్రశ్నించారు. “కరుణ్ నాయర్



దేశవాళీ క్రికెట్‌లో ఎప్పుడూ 4 లేదా 5వ స్థానంలో ఆడేవాడు. అలాంటి ఆటగాడిని అకస్మాత్తుగా మూడో స్థానంలో ఎలా ఆడించారు? 4, 5వ స్థానాల్లో ఆడే ఆటగాళ్లందరూ టాప్ ఆర్డర్ బ్యాటర్లుగా మారిపోతున్నారు. కానీ నా కొడుకు ఒక స్పెషలిస్ట్ టాపార్డర్ బ్యాట్స్‌మెన్. అతను ఓపెనర్‌గా మాత్రమే ఆడగలడు” అని టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. అయితే, భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ తన కొడుకుకు ఆశలు కల్పించినట్లు రంగనాథన్ ఈశ్వరన్ తెలిపారు. “గౌతమ్ గంభీర్ నా కొడుకుతో మాట్లాడుతూ, ‘నువ్వు సరైన మార్గంలోనే ఉన్నావు. నీకు తప్పకుండా అవకాశం వస్తుంది. ఒకటి, రెండు మ్యాచ్‌లతోనే నేను నిన్ను జట్టు నుండి తొలగించే వ్యక్తిని కాదు. నీకు ఎక్కువ అవకాశాలు ఇస్తాను’ అని హామీ ఇచ్చాడు” అని తెలిపారు. అభిమన్యు ఈశ్వరన్ దేశవాళీ క్రికెట్‌లో 103 మ్యాచ్‌లలో 48.70 సగటుతో 27 సెంచరీలు సహా మొత్తం 7841 పరుగులు సాధించాడు.తన కొడుకు 23 సంవత్సరాల కఠోర శ్రమకు తప్పకుండా ఫలితం లభిస్తుందని రంగనాథన్ ఈశ్వరన్ నమ్మకం వ్యక్తం చేశారు.

# ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష

## కేవలం పురుషులకే అన్న నిబంధనపై ఆగ్రహం

## తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,**

భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. కేవలం పురుషులకే వీటిని రిజర్వ్ చేయడాన్ని సుప్రీం తప్పు పట్టింది. ప్రస్తుత విధానాన్ని అమలు చేయకూడదని తేల్చి చెప్పింది. మహిళలపై పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ అంశంపై తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం.. ఆర్మీ ఉన్నతాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ విభాగంలో పురుషులకు 6.. మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయం. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమే. అంతేగానీ, ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది. మహిళలపై పరిమితి పెట్టి.. ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయడం సమంజసం కాదని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఇలాంటి విధానాలను అనుసరిస్తే ఏ దేశం భద్రంగా ఉండబోదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎంపిక ప్రక్రియలో భాగంగా స్త్రీ, పురుష అభ్యర్థుల మెరిట్ జాబితాను బహిర్గతం చేయాలని సూచించింది.

# కృష్ణా పరివాహకంలో భారీ వర్షాలు

## జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు

**హైదరాబాద్,**



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. వరద చేరుకోవడంతో పలు ప్రాజెక్ట్‌ల గేట్లు- తెరిచారు. నాగార్జునసాగర్, హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, తుంగభద్ర డ్యామ్, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ జలాశయాల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది. హిమాయత్ సాగర్‌కు వరద నీరు మళ్లీ పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిమాయత్ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. వరద నీరు పెరగడంతో రెండో గేట్‌ను మూడు ఫీట్ల మేర ఎత్తారు. ఇప్పటి వరకు ఒక్క గేటు- మాత్రమే అధికారులు తెరిచి నీటిని విడుదల చేశారు. హుస్సేన్ సాగర్ డేంజర్ బెల్స్ మోగిస్తుండటంతో ప్రమాదకరస్థాయిలో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు చేరుకుంది. హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటింది. ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారాహిల్స్, బుల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద వస్తోంది. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని అధికారులు మూసీలోకి వదులుతున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీవహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. తిరిగి క్ష సర్వీస్ రోడ్డును అధికారులు మూసివేశారు. వరద ప్రవాహంతో రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్ వైపు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మూసీ పరీవాహక ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

## ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా

**గాంధీనగర్,**

బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్




మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు-ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

## ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది

## ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు

## హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ

**న్యూఢిల్లీ,**

రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజర్రాౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రిందిదించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన



చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

# రాష్ట్రానికి భారీ వర్ష సూచన

## పిడుగులతో కూడిన వర్షం పడే ఛాన్స్

**అమరావతి,**

ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు- తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు- అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం ... బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది.మరోవైపు.. నంద్యాల జిల్లాలోని మిడ్తూర్‌లో భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వాగు ప్రవహిస్తోంది. నందికొట్కూరు నుంచి నంద్యాలకు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

# పార్లమెంట్‌లో అదే రభస

## బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు

## ఉభయ సభలు వాయిదా

## అనుమానాల నివృత్తిపై భేటీకి ఇసి సమ్మతి

న్యూఢిల్లీ,

ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మ-క్కై-÷-కందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.



# యదార్థ సంఘటనల 'ఏలుమలై'

యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఏలుమలై'. హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా పరిచయం అవుతున్నారు. ప్రియాంక ఆచార్, జగపతిబాబు ప్రధానపాత్రధారులు. పునీత్ రంగస్వామి దర్శకుడు. తరుణ్ కిశోర్ సుధీర్ నిర్మాత. త్వరలో సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా నుంచి భావోద్వేగపూరితమైన గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. 'కాపాడు దేవా..' అంటూ సాగే ఈ పాటను కాసర్ల శ్యామ్ రాయగా డి.ఇమ్మాన్ స్వరపరిచారు. మంగ్లీ ఆలపించారు. ఓ ప్రేమ జంట విడిపోయే క్షణాలను ఈ పాట ఆవిష్కరిస్తుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ చిత్రంలో నాగభరణ, కిశోర్‌కుమార్, సర్దార్ సత్య తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: అద్వైత గురుమూర్తి, నిర్మాణం: తరుణ్ సుధీర్ క్రియేషన్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్.

# ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్

గగన్‌బాబు, కశికాకపూర్ జంటగా, సత్యం రాజేష్, సాయి రోనక్ కీలక పాత్రధారులుగా ఎ.కె.జంపన్న దర్శకత్వంలో, తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ఆదివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి క్లాప్ ఇవ్వగా, వివేక్ కూచిభట్ల కెమెరా స్విచాన్ చేశారు. చిత్ర దర్శకుడు ఎ.కె.జంపన్నకు చిత్ర నిర్మాత తోట లక్ష్మీకోటేశ్వరరావు స్క్రిప్ట్‌ని అందించారు. తొలిషాట్‌కు దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. అతిథులంతా చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. కథ నచ్చి, ఈ సినిమాను తానే నిర్మించాలనే పట్టుదలతో నిర్మాత కోటేశ్వరరావు గోల్డెన్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించారని, ఇదొక ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ అని, త్వరలోనే షూటింగ్ మొదలుపెడతామని దర్శకుడు జంపన్న తెలిపారు. తమ సంస్థ నుంచి వస్తున్న ఈ తొలి చిత్రం.. దేశమంతా మాట్లాడుకునేలా ఉంటుందని నిర్మాత తోట లక్ష్మీకోటేశ్వరరావు చెప్పారు. ఇంకా హీరోహీరోయిన్లు గగన్, కాశికా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: వి.కె.రామరాజు, సంగీతం: అనూప్ రూబెన్స్.







# సిస్టర్ సెంటిమెంట్‌తో కూడిన మాఫియా కథ?

అల్లు అర్జున్ అట్లీ సినిమాకు సంబంధించిన ప్రకటన వచ్చిన నాటి నుంచి ఈ సినిమా సెట్స్‌కి ఎప్పుడెప్పుడు వెళ్తుందా? అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. భారీ పానిండియా చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమాపై ఓ తాజా సమాచారం వెలుగు చూసింది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌ని అట్లీ పూర్తి చేశారట. మాఫియా నేపథ్యంలో ఓ డాన్ చుట్టూ ఈ కథ తిరుగుతుందట. ఇందులో బన్నీ పాత్రలో మూడు కోణాలుంటాయట. పైగా ఈ సినిమాలో బన్నీ నెగెటివ్ షేడ్స్‌లో కనిపిస్తారని తెలుస్తున్నది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. సిస్టర్ సెంటిమెంట్ ఈ కథలో బలంగా ఉంటుందట. ముఖ్యంగా బన్నీ అక్క పాత్ర చాలా ఎమోషనల్ టోన్‌లో సాగుతుందని తెలిసింది.





# రెండేళ్లలో ఆరు సినిమాలు

చిత్ర నిర్మాణ సంస్థ 70%వీవీ% ఎంటైర్టైన్మెంట్స్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఒకేసారి ఆరు కొత్త సినిమాల స్క్రిప్టులు లాక్ చేస్తూ, ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు సంస్థ అధినేతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి. వచ్చే రెండేళ్లలో ఈ ఆరు సినిమాలను వరుసగా తెరకెక్కించి, విడుదల చేయనున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. వేర్వేరు జానర్స్‌లో ఎప్పటిలాగే క్వాలిటీ స్టోరీ టెల్లింగ్‌కి ప్రాధాన్యం ఇస్తూ ప్రేక్షకుల్ని అలరించేలా ఈ సినిమాలను నిర్మిస్తామని నిర్మాతలు తెలిపారు.తమ సంస్థ నుంచి గతంలో వచ్చిన భలే మంచిరోజు, ఆనందోబ్రహ్మ, యాత్ర, శ్రీదేవి సోడా సెంటర్ సినిమాలు వాణిజ్య పరంగా విజయాలను అందుకోవడంతోపాటు క్రిటిక్స్ అభినందనలు కూడా అందుకున్నాయి.

# 'పరదా'లో అనుపమ 2.0ని చూస్తారు..

పురుషాధిపత్యంపై విసిగిపోయిన ఓ అమ్మాయి ధైర్యంగా తీసుకున్న నిర్ణయమే ప్రధానాంశంగా రూపొందిన చిత్రం 'పరదా'. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్ కీలక పాత్రలు పోషించారు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకడ నిర్మాతలు. ఈ నెల 22న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. హీరో రామ్ పోతినేని ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. అందర్నీ ఆలోచింపజేసే, ఆనందింపజేసే సినిమా 'పరదా' అని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పారు. ఈ సినిమాలో అనుపమ 2.0ని చూడబోతున్నామని, తను అంత అద్భుతంగా నటించిందని నిర్మాత విజయ్ తెలిపారు. ఇది బిగ్ స్కేల్‌తో తీసిన ప్రాపర్ కమర్షియల్ సినిమా అని, ఈ మంచి ప్రయత్నానికి ఆర్థికంగా కూడా విజయాన్నిస్తే.. ఇలాంటి మంచి కథలు మరిన్ని వస్తాయని దర్శకుడు ఆకాంక్షించారు. మరో నిర్మాత శ్రీధర్ కూడా మాట్లాడారు.

# అభినయాల తారకి..
# అక్షర నీరాజనం..

చారడేసి కళ్లు.. వంకీల జుట్టు.. అన్నింటికి మించిన అభినయం.. ఆమెను గొప్పనటిని చేశాయి. వెండితెరపై వెలుగొందిన తార.. కృష్ణుడు అంటే ఎన్టీఆర్ ఎలాగో, సత్యభామ అంటే జమునే మన మదిలో మెదులుతారు. మిస్సమ్మ చిత్రంలో అమాయకత్వం.. పండంటికాపురంలో రాణీ మాలినీదేవి.. మూగమనసులలో గౌరమ్మ.. గుండమ్మ కథలో పెంకిపిల్ల.. ఇలా అనేక పాత్రలు ఆమె అద్భుత అభినయానికి అద్దంపడతాయి. నాటితరం తెలుగు ప్రేక్షకుల్లో ఆమె అభిమానులు అనేకమంది.. ఆమె స్టయిల్‌ను ఫాలో అయిన నాటి మహిళలు ఎందరో.. తెలుగు చిత్ర పరిశ్రమలో కథానాయకులుగా రాణించినవాళ్లు ఎంతోమంది ఉన్నారు. అందులో కొందరు మాత్రమే తమదైన కళా ప్రతిభను ప్రదర్శించి, తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి నటీమణుల్లో మణిపూస జమున. ఆమె మాతృభాష తెలుగు కాకపోయినా, తెలుగింటి అమ్మాయిగా ప్రేక్షకుల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారు.తండ్రి వ్యాపారరీత్యా మకాం దుగ్గిరాలకు మార్చారు. అక్కడే జమున హైస్కూలు విద్యాభ్యాసం మొదలైంది. చదువులోనే కాదు.. ఆటపాటల్లోనూ జమున ఫస్టే. అంతరజిల్లా పాటల పోటీల్లో జమునకు ప్రథమ బహుమతి వచ్చింది. అప్పటి





నుంచీ నటన, గానం, సంగీతంపై ఆమె మక్కువ ఏర్పడింది. 'ఛలో ఢిల్లీ' నాటకంలో వసుంధర పాత్ర పోషించారు. అప్పట్లో కమ్యూనిస్టుల ప్రాభవం.. ప్రజానాట్యమండలిగా వర్ధిల్లుతున్న దశ. ఆ సమయంలో గరికపాటి రాజారావుగారు జమునతో 'మా భూమి' నాటకంలో కమల చెల్లెలుగా కీలకపాత్ర వేయించారు. ఆమె నటనను చూసి, సినీ పరిశ్రమకూ రాజారావుగారే పరిచయం చేశారు. బుర్రకథ పితామహుడు నాజర్ ఆధ్వర్యంలో జమున శిక్షణ తీసుకొన్నారు. సంగీతం అంటే జమునకు మక్కువ. చిన్నప్పుడే హార్మోనియం, వీణ నేర్చుకొన్నారు.

సినీ అరంగేట్రం..

దుగ్గిరాలకు చెందిన శ్రీమన్నారాయణకు చిత్రసీమతో అనుబంధం ఉంది. ఆయన కొన్ని చిత్రాల్లో నటించారు. ఆయన సిఫార్సు మేర 'జై వీర భేతాళ' అనే జానపద చిత్రంలో కథానాయికగా జమునకు అవకాశం వచ్చింది. అందులో గుమ్మడి కథానాయకుడు. స్కూలు ఫైనల్ పరీక్షల్ని సైతం పక్కన పెట్టి, అమ్మానాన్నలతో మద్రాస్ బయల్దేరింది జమున. 'జై వీర భేతాళ'లో మంచి వేషమే. ఈ సినిమాతో కెరీర్ మలుపు తిరుగుతుందనుకున్నారు జమున. కానీ దురదృష్టవశాత్తూ ఆ చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. అయితే.. జమున నిరాశ పడలేదు. ఆ విషయం ఆమె ఎక్కడా ప్రస్తావించేవారు కాదు. ఆ వెంటనే ప్రజానాట్యమండలికి చెందిన గరికపాటి రాజారావు నిర్మించిన 'పుట్టిల్లు'లో ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే 'వద్దంటే డబ్బు' ఆఫర్ వచ్చింది. అయితే ఈ రెండు చిత్రాలూ బాక్సాఫీసు దగ్గర బోల్తా పడ్డాయి. తొలి సినిమా ఆగిపోవడం, రెండు చిత్రాలు ఫ్లాప్ అవ్వడంతో జమున కెరీర్ ఏమవుతుందోనని అనుకున్నారు. కానీ 'మా గోపీ' చిత్రం ఆర్థికంగా విజయం సాధించడంతో పాటు జమునకూ మంచిపేరు తెచ్చింది. 'నిరుపేదలు', 'మిస్సమ్మ', 'వదిన గారి గాజులు', 'అంతా మనవాళ్లే' ఇలా వరుస విజయాలతో జమున చిత్రసీమలో ఒక వెలుగు వెలిగారు. ఏ పాత్రకైనా జమున సరితూగుతుందన్న గుర్తింపు తెచ్చుకొన్నారు. 'దొంగరాముడు', 'తెనాలి రామకృష్ణ', 'మూగ నోము', 'రాము', 'బొబ్బిలి యుద్ధం', 'నాదీ ఆడజన్మే', 'పూల రంగడు', 'రాముడు – భీముడు'... ఇలా ఒకటా రెండా, పదుల సంఖ్యలో సినిమాలన్నీ సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. అన్నపూర్ణ, జగపతి, సురేశ్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థలన్నింటిలోనూ జమున చిత్రాలు చాలానే చేశారు. ఎన్టీఆర్‌తో ఏకంగా 31 చిత్రాల్లో జమున కథానాయికగా నటించారు. దాదాపు అవన్నీ హిట్లే. అన్నింట్లోనూ రకరకాల పాత్రలు చేయడం వైవిధ్యభరితంగా జమున పేరొందారు. అలా జమున కెరీర్ నాన్‌స్టాప్‌గా దూసుకుపోయిందనే చెప్పాలి.

### పదేళ్లుగా కథనాయికగా..

కథానాయికగా పదేళ్లు చిత్రసీమలో ఉండడం ఓ అరుదైన ఘనత. దానికి కారణం.. విభిన్నమైన పాత్రలు, విలక్షణమైన నటన. అల్లరి అమ్మాయిగా, పొగరుబోతు గృహిణిగా, అమాయకపు ఇల్లాలిగా ఇలా అన్ని పార్శ్వాలూ పలికించారు. సత్యభామ పాత్రలకు ఆమెదే పేటెంట్. సత్యభామ పాత్రని ఎలా చేయాలో భావి తరాలకు ఆమె ఓ పాఠం నేర్పించి వెళ్లారు. 'వినాయక చవితి'లో తొలిసారి సత్యభామ అవతారం ఎత్తారు జమున. అందులో ఆ పాత్ర సాత్వికంగానే ఉంటుంది. 'శ్రీకృష్ణ తులాభారం'లో మాత్రం సత్యభామగా జమున విశ్వరూపం చూడొచ్చు. 'సత్యభామ పాత్రని నువ్వు చేయలేవు..' అని హితులు, శ్రేయోభిలాషులు ఆమెను వెనక్కిలాగే ప్రయత్నం చేస్తే ఓ ఛాలెంజ్‌గా స్వీకరించి, ఆ పాత్రని రక్తికట్టించారు. అప్పటి నుంచీ.. సత్యభామ పాత్రంటే జమున గుర్తుకురావడం పరిపాటి. 'పండంటి కాపురం'లో రాణీ మాలినీదేవి.. పాత్ర జమున కెరీర్‌లో మరో కలికితురాయి.

ట్రెండ్ ఫాలోయర్..

పెద్దింటి అమ్మాయిగా రాణీమాలినీ దేవిగా ఆమె చూపించిన దర్పం.. ఇంకెవ్వరికీ సాటి రాదు. జమున కట్టు బొట్టు కూడా కొత్తగా కనిపిస్తాయి. ఆమె కళ్లకు పెట్టుకునే కాటుక దగ్గర నుంచి, ఆమె చీర కట్టుకూ అప్పట్లో ఎంతోమంది అభిమానులు. 'జమున చీరలొచ్చారు' అంటూ వస్త్ర దుకాణాల దగ్గర బోర్డులు పెట్టేవారంటే.. ఆ రోజుల్లో జమున క్రేజ్‌ని ఎంతుందో అర్థం చేసుకోవొచ్చు. ఆమె స్టయిల్‌ను హావభావాలతో సహా నాటి మహిళలు ఫాలో అయ్యేవారంటే అతిశయోక్తి కాదు.



ఆమె మాట తీరు, ఆ దర్పం అన్నీ ఆమె అభిమానులు చాలామంది అనుకరించేవారు.

### ఇష్టాయిష్టాలు..

జమునకు కుక్కలంటే చాలా ఇష్టం. ఆమె ఇంట్లో ఎప్పుడూ ఓ అరడజను బుజ్జి కుక్కలు తిరుగుతూ ఉంటాయి. దాదాపు తన జీవిత కాలంలో దాదాపుగా వంద కుక్కపిల్లల్ని పెంచుకొన్నారావిడ. ఆమెకు వెన్న, మీగడ అంటే ఎంతో ఇష్టం. తన స్నేహితుల దగ్గరికి ఆమె ఎప్పుడు వచ్చినా.. వారు ఆమె దగ్గరికి వచ్చినా వెన్న, మీగడ తీసుకుని వస్తారు. ఆమెకు అవి అంటే అత్యంత ప్రీతిపాత్రం.

### విభేదాలు..సర్దుబాట్లు..

'భూకైలాస్' చిత్రం షూటింగ్‌లో జరిగిన ఓ సంఘటన కారణంగా ఎన్టీఆర్, ఏయన్నార్ జమునతో కలసి నటించకూడదని నిర్ణయించుకొన్నారు. ఆ తర్వాత మూడేళ్ల పాటు వీరి ముగ్గురి మధ్య మాటలే లేవు. 'గుండమ్మ కథ' చిత్రంతో వీరి మధ్య రాజీ కుదిరింది. ఎన్టీఆర్, ఏయన్నార్, జమున లను ఒకచోట కూర్చో బెట్టి రాజీ కుదిర్చింది చక్రపాణి. అక్కినేని సరసన గుండమ్మ కథ చిత్రంలో నటించిన జమున ఈ ఒప్పందంలో భాగంగా నందమూరితో 'గులేబకావళి కథ' చిత్రంలో నటించారు. అలాగే అక్కాచెల్లెళ్లలా ఉండే సావిత్రితో కూడా ఎవరో గిట్టనివాళ్లు తగాదాపెట్టారని, ఏడాదిపాటు మాట్లాడుకోలేదనీ, ఆ తర్వాత మళ్లీ కలిసిపోయామని జమున ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే తమిళ చిత్రసీమలో జయలలితతోనూ రిహార్సల్స్ సందర్భంలో గొడవపడినా, ఆమె నటన చూసి, ఫిదా అయినట్లు జమున ఒక సందర్భంలో చెప్పారు.

### కొత్త హీరోలతోనూ..

హీరోయిన్‌గా అగ్ర స్థానంలో ఉన్న తరుణంలో కూడా కొత్త హీరోల సరసన నటించడానికి జమున అభ్యంతరం చెప్పేవారు కాదు. కైకాల సత్యనారాయణ తొలి చిత్రం 'సిపాయి కూతురు'లో జమునే హీరోయిన్. అలాగే రమణమూర్తి తొలి చిత్రం 'ఎమ్మెల్యే'లో కూడా జమున కథానాయికగా నటించారు. అలాగే హరినాథ్ తొలిచిత్రం 'మా ఇంటి మహలక్ష్మి'లో జమునే కథానాయిక. వీరి తర్వాత తరంలో కృష్ణంరాజు విలన్ వేషాల నుంచి హీరో పాత్రలు వేయడం మొదలుపెట్టినప్పుడు ఆయన సరసనా జమున నటించారు. సాధారణంగా హీరోయిన్లకు కెరీర్ చాలా తక్కువ. నిత్యం పోటీని ఎదుర్కొంటూ కొంతకాలం తర్వాత తెర మరుగవుతుంటారు. కానీ జమున విషయం అలా కాదు. ఎన్టీఆర్, ఏయన్నార్‌తో ప్రారంభించి, తర్వాతి తరం హీరోలు కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, రామకృష్ణతో కూడా ఆమె నటించారు. హాస్య చిత్రాల కథానాయకుడు చలం సరసన 'మట్లిలో మాణిక్యం' సినిమాలో జమున హీరోయిన్‌గా నటించడం ఆ రోజుల్లో సంచలనం. దాదాపు పాతికేళ్లు హీరోయిన్‌గా కొనసాగి, జమున చరిత్ర సృష్టించారు.

### ఆ పాట నాడు గొప్ప క్రేజ్..

ఎన్టీఆర్, కృష్ణ హీరోలుగా నటించిన 'దేవుడు చేసిన మనుషులు' చిత్రంలో 'తొలిసారి నిన్ను చూశాను నేను' పాటలో జమున ఇచ్చిన అప్పియరెన్స్ అప్పట్లో పెద్ద క్రేజ్. అందులో హీరో అమ్మాయిలతో ఎక్కువగా తిరుగుతుంటాడు. అలాంటి క్యారెక్టర్ పక్కన ఎందుకు చేశావంటూ జమున విమర్శలు సైతం ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కృష్ణ, జమున 'మమత' చిత్రంలో కలసి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కొడైకెనాల్‌లో జరుగుతున్నప్పుడు 'దేవుడు చేసిన మనుషులు' చిత్రం పాటలో నటించమని కృష్ణ అడిగితే జమున కాదనలేకపోయారని ఒక సందర్భంలో ఆమె చెప్పారు.

బహుభాషా నటి..

జమున కన్నడ అమ్మాయి అయినా.. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కూడా నటించారు. ఆ చిత్రాలు కూడా ఘన విజయాలందుకున్నాయి. తమిళ మహానటులు ఎంజీఆర్, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ వంటి వారితో జమున నటించి, ఆకట్టుకున్నారు. 'పణం పడుత్తుం పాడు' (1954), చిత్రంతో కోలీవుడ్‌కు పరిచయమయ్యారు. 'మిస్సియమ్మ(మిస్సమ్మ)', తెనాలి రామన్, తంగమలై రహస్యం, తిరుట్టు రామన్, నాళయతీర్పు వంటి పలు విజయవంతమైన చిత్రాలు జమున నటించినవే. క్యారెక్టర్ నటిగా 'తూంగాదే తంబి తూంగాదే' చిత్రంలో కమల్‌హాసన్‌కు తల్లిగా నటించారు. అప్పట్లో తమిళ పరిశ్రమలో హీరోలకు సమానంగా పారితోషికం పొందిన సావిత్రి తర్వాత ఆ స్థాయిలో అందుకున్న నటి జమునే.

మూడేళ్ల పాటు ఇద్దరు అగ్ర హీరోలు జమునని దూరం పెట్టారు. ఆ సమయంలో జమున బాలీవుడ్‌పై దృష్టి పెట్టారు. అక్కడ 12 చిత్రాల్లో నటించారు. 'మిలన్' చిత్రం ఆమెకు ఎంతో పేరు తీసుకొచ్చింది. ఈ సినిమాకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు వచ్చింది. అప్పుడే చాలామంది ముంబైకి మకాం మార్చేయమని జమునకు సలహా ఇచ్చారు. అందుకు ఆమె సమ్మతించలేదు. తెలుగు చితస్రీమని వదల్లేదు. 'గుండమ్మ కథ'తో జమున హవా మళ్లీ మొదలైంది. కథానాయికగా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే తిరుపతిలో జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న రమణారావుని వివాహం చేసుకొన్నారు జమున. పెళ్లి తరవాత కూడా పదేళ్ల పాటు కథానాయికగా అగ్ర స్థానంలోనే ఉన్నారు. అందుకు భర్త సహకారం చాలా ఉందని ఆమె ఒక సందర్భంలో చెప్పారు. ఆ తరవాత కొడుకు వంశీకృష్ణ, కూతురు స్రవంతి పుట్టారు. అటు పిల్లల్ని చూసుకొంటూ, ఇంటి వ్యవహారాలు చక్కబెట్టుకొంటూ, సినిమాల్లోనూ జమున రాణించారు.

### నా కూతుర్ని చూసి గర్వపడుతుంటా!




స్రవంతి ప్రపంచస్థాయి కళాకారిణిగా రాణిస్తుంది. అమ్మగా ఇంతకంటే సంతోషం ఏం కావాలి? ఐ లవ్ హర్. మనవడూ అమ్మ దారిలోనే గుర్తింపు తెచ్చుకుంటున్నాడు అని ఆమె కూతురు, మనవడు గురించి సగర్వంగా చెబుతారామె.

### కలకాలం కళాకారిణిగా..



కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎనలేని సేవలు చేశారు జమున. రాష్ట్రమంతా తిరిగి పదివేల మంది కళాకారుల వివరాలు సేకరించారు. వాళ్లకు ఇళ్లస్థలాలు మంజూరు చేయడంలో కృషి చేశారు. కొన్ని కాలనీలకు 'జమున' పేరు పెట్టడం ఆమె కృషికి నిదర్శనం.



అక్షరకలం

# ఉద్యోగస్తులకు మాదిరిగా రైతులకు లోన్లు...

కాస్మోస్ బ్యాంక్ వారికి రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు...

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.





భూపాలపల్లి జిల్లా ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 11:

ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్న విషయం తెలిసిందే,పెట్టుబడి ఖర్చులు రిస్క్ తక్కువగా ఉండడంతో రైతన్నలు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి పెడుతున్నారు.ఇక ఇదిలా ఉంటే ఇప్పుడు కొన్ని బ్యాంకులు సైతం ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు రుణాలు ఇవ్వడానికి ముందుకొస్తున్నాయి. దీనిలో బాగంగా పరకాల పట్టణం లోని జిఎంఆర్ గార్డెన్స్ లో సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రైతులకు రుణాలు అందించే అంశంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి కాస్మోస్ బ్యాంకు అధికారులతో పాటు ముఖ్యఅతిథిగా మాజీఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు.ఆయిల్ ఫాం రైతులను ప్రోత్సహించేలా లోన్లు ఇవ్వడానికి కాస్మోస్ లాంటి బ్యాంకులు ముందుకు రావడం శుభ సూచకమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డిగారు అన్నారు.అదే విధంగా ఈ కార్యక్రమానికి హాజరైన సువెన్ ఆగ్రో ఎండి గండ్ర గౌతమ్ రెడ్డి తో పాటు బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో రైతులు సుమారు 4 సంవత్సరాలుగా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు. ఇప్పటికే దిగుబడి కూడా వస్తుంది. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు సంబంధించిన భూముల పట్టాలపై ఇతర బ్యాంకుల్లో ఉండడం వల్ల కొత్త లోన్లు తీసుకునే వెసులుబాటు లేదు.ఈ సందర్భంగా కాస్మోస్ బ్యాంకు అధికారులతో మాట్లాడినపుడు ఆయిల్ ఫాం రైతులకు వచ్చే ఆదాయాన్నే ప్రామాణికంగా తీసుకొని లోన్లు ఇవ్వడానికి కాస్మోస్ బ్యాంకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు మరియు హార్టికల్చర్ ఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమస్యని పరిష్కరించాలని వినతి పత్రం



సూర్యాపేట, ఆగస్టు 11 ,అక్షర కలం/ ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రం.. కలెక్టరేట్ జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి కేజీబీవీ పాఠశాల సమస్యను పరిష్కరించి విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూపించాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్డిఏ పీడీ కి వినతిపత్రం అందజేయడం జరిగింది .అనంతరం బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భోద్రబోయిన సైదులు, %ూణుూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూలి అర్వపల్లి కేజీబీవీ పాఠశాల యొక్క ప్రహరి గోడ ఆనుకొని ఒక కుంట ఉన్నది పతి సంవత్సరం వర్షాకాలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చినప్పుడు ఆ పాఠశాలకు విద్యార్థిని,విద్యార్థిని తల్లిదండ్రులు,సిబ్బంది, ఉపాధ్యాయులు వరద ప్రభావం వల్ల వర్షపు నీటిని దాటుకుండా వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారు, అధికారులు సమస్యను పరిష్కరించకుండా వర్షం వచ్చిన ప్రతిసారి సెలవులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.తప్ప పరిష్కారం చూపడం లేదు తక్షణమే తుంగతుర్తి శాసనసభ్యులు సూర్యాపేట, జిల్లా కలెక్టర్ స్పందించి జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి కేజీబీవీ పాఠశాల సమస్యను పరిష్కరించి, సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించి విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు మదనాచారి కొమ్ము నాగయ్య శ్యామ్ భరత్ ప్రణయ్ మహేష్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నిర్మాతలు మరియు సినీ ఫెడరేషన్‌కు చెందిన సంఘాల ప్రతినిధులతో సమావేశం.

హైదరాబాద్ /అక్షర కలం :

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, సినీ నిర్మాతలు మరియు సినీ ఫెడరేషన్‌కు చెందిన సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా పరిశ్రమ అభివృద్ధి, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వాడుకలోకి తెస్తాం



సూర్యాపేట ఆగస్టు 11,అక్షర కలం /ప్రతినిధి :

ఆరంభ సూరత్వమే తప్ప ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను గత ప్రభుత్వం ఆచరణలోకి తేలేకపోయిందని రూ 35 కోట్లు పెట్టి నిర్మించిన మార్కెట్ గాలి వెలుతురు లేక వెలవెల పోతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించి వాడకంలోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మూడేళ్లుగా వాడకంలో లేదన్నారు. కెసిఆర్ ప్రారంభించిన తర్వాత నాలుగు రోజులు మాత్రమే నడిపారని గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపై పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గార్లకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడకంలోకి తేవాలని కోరగా స్పందించిన వారు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను సందర్శించాల్సిందిగా తెలిపారు అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయంలో మార్కెటింగ్ శాఖ మున్సిపాలిటీకి ఇబ్బందులు ఉన్నాయని వాటిని సరిచేసుకొని తగిన చర్యలు తీసుకొని వాడకల్లోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమే రెండు మూడు రోజుల్లో కలెక్టర్కు నివేదిక సమర్పించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఈ కిరణ్ తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేర నియత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి ..జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్






నల్లగొండ, ఆగస్టు 11, అక్షర కలం /ప్రతినిధి:

నేర నియంత్రణలో బాగంగా మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలనీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గారు అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోనీ %ూఎజు శ్రీఘుఎం – చీూూ+ూచీణూ ఎవశ్రీఅవజవం% అనే నినాదం తో నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, %జజుచీూ%, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం %ూూ్రా% మౌనిక ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, %భూూ జ×% కరుణాకర్, %=×% సంతోష్,సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ ఆగస్టు 11, అక్షర కలం /ప్రతినిధి :

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.



# రంగారెడ్డి జిల్లా క్రీడా మైదానాల అభివృద్ధి పై నిఘా పెట్టిన మధుయాష్కీ గౌడ్:



హైదరాబాద్: ఆగస్టు 11,

( అక్షర కలం) అరకొర సౌకర్యాల తో వెలవెల పోతున్న క్రీడా మైదానాల అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వ ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కీ గౌడ్ నిఘా పెట్టారు. ఇటీవలే రంగారెడ్డి జీల్లా లోని సరూర్ నగర్ స్టేడియం లో ఆకస్మిక తనికి చేశారు. స్టేడియమ్ లోని అన్నీ క్రీడా మైదానాలను పరిశీలించారు. క్రికెట్ క్రీడ కి సంబందించిన పెవిలియన్ అసౌకర్యంగా ఉన్న విషయాన్ని సంబంధిత అధికారులతో, క్రీడాకారులతో తెల్సుకున్నారు. వెంటనే రంగారెడ్డి ల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో ఫోన్ లైన్ ద్వారా క్రికెట్ క్రీడా పెవిలియన్ కి వెంటనే అవసరమైన మరమ్మతులు పూర్తి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఆదేశించారు. ఆదేశించిన మరుసటి రోజే పెవిలియన్ సుందరీకరణ, మరమ్మతుల పనులు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా శిక్షణ కు వచ్చే క్రికెట్ క్రీడాకారులు, స్టేడియమ్ క్రీడా పరిపాలనా అధికారి ఎర్రబెల్లి వేంకటేశ్వర్ రావు, క్రికెట్ కోచ్ జె రాజశేఖర రెడ్డి లు మధుయాష్కీ గౌడ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ నారాయణ రెడ్డి సత్వర స్పందనకు కూడా వారు దన్యవాధాలు తెలిపారు.

# రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం

ఇరు దేశాల భూభాగాల మార్పిడి ఉంటుంది

శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశిస్తున్నా

డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,

మూడున్నరేళ్లు గడిచినా రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడలేదు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ట్రంప్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి కూడా ఉంటుందని చెప్పారు. తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ట్రంప్ స్పందిస్తూ... రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, కొన్ని భూభాగాలు మార్చుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే, ఏయే భూభాగాలు అనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. వాస్తవానికి ఈనెల 15న అలస్కా వేదికగా పుతిన్ తో భేటీ కానున్నట్టు ట్రంప్ తొలుత ప్రకటించారు. అయితే, దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో, తొలుత పుతిన్ తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం.

# తెలంగాణ సీఎంగా బీసీ వ్యక్తి రేవంత్ తో మంచి అనుబంధం ఉంది విభేధాలు అనేవి తప్పుడు వార్తలు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డితో తనకు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆ ప్రచారంలో నిజం లేదని... అవన్నీ తప్పుడు వార్తలని చెప్పారు. రేవంత్ కు, తనకు మధ్య మంచి అనుబంధం ఉందని తెలిపారు. తమ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లే బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేయగలిగామని చెప్పారు. బీజేపీ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ ల మౌనం బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

# సొంతూళ్లకు నగరవాసులు

హైదరాబాద్–విజయవాడ ట్రాఫిక్ మాయం

జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు

కిలోమీటర్ల మేరా బారులు తీరిన వాహనాలు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

హైదరాబాద్,

రాఖీ పౌర్ణమి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరడంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. పండగ రద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.హైదరాబాద్ నగర శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా వాహనాలతో నిండిపోయాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. మరోవైపు, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద కూడా ఇదే తరహా పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపుగా స్తంభించిపోవడంతో, వాహనాలు ముందుకు కదలలేని దుస్థితి ఏర్పడింది. ఈ ఊహించని ట్రాఫిక్ జామ్ వల్ల గంటల తరబడి ప్రయాణం సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలతో సమన్వయం చేసుకుంటూ, వాడ వాడలకు మౌలిక వసతుల కల్పన కల్పిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నాం: పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ .



**శేరిలింగంపల్లి, అక్షర కలం**

మౌలిక వసతులు కల్పన, కాలనీల, బస్తీలా అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నాం : కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ .సోమవారం రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తిలలో ఏడు కోట్ల ఇరవై ఏడు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు గౌరవ పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ హమీద్ పటేల్ శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ , స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి శంకుస్థాపన చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రాజేశ్వరి నగర్, కొల్లా లగ్జారియా విల్లాస్ దగ్గర 50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్, బాబాయ్ హోటల్ వెనుక రోడ్డులో 45 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ లో 70 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్ సంతోష్ దాబా వెనుక వీధిలో 20 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్ పార్క్ అవెన్యూ దగ్గర 40 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, హనీఫ్ కాలనీలో 65 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, ప్రేమ్ నగర్ ఏ బ్లాకు 9, 10, 11 వ వీధులలో 80 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, ప్రేమ్ నగర్ బీ బ్లాకు 40 ఫీట్ల రోడ్డులో 72 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, సిద్దక్ నగర్ గవర్నమెంట్ స్కూల్ ఎదురుగా 30 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, గచ్చిబౌలి ఏంపిపి స్కూల్ భవన నిర్మాణం కొరకు 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతోనూ, సాయి నగర్ దర్గాలో 20 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, మాదాపూర్ దుర్గం చెర్వు దగ్గరలో ఎస్సీసీ బిల్డింగ్ పక్కన 35 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు గాను సోమవారం రోజు శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ ,కార్పొరేటర్లు హమీద్ పటేల్ , రాగం నాగేందర్ యాదవ్ సీనియర్ నాయకులు రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా, కరీం లాలా, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, యన్ రూప రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి యాదవ్, మంగళరావు తిరుపతి పటేల్, మధు ముదిరాజ్, అజయ్ సింగ్, వివి రావు, బ్రహ్మయ్య, రమణ, చలపతి రావు, దీపక్ కచ్చావా, ప్రసాద్ రావు, విజయ్ శర్మ, బసవ శంకర్ కాట్రగడ్డ, ప్రశాంత్, అబ్దుల్ వసీం, అక్షయ్ అభి, సమద్, జాఫర్, ముక్తార్, తోట సురేష్, సయ్యద్ నవీద్, షేక్ హిమమ్, సయ్యద్ ఉస్మాన్, జలీల్, రవీందర్ రెడ్డి, డా. రమేష్, గొల్లెం యాదగిరి, గిరి గౌడ్, అబేద్ అలీ, వెంకటేష్, శ్యామల, మంగమ్మ, పార్ధు, వెంకట్ రెడ్డి, సత్యం గౌడ్, సత్తిబాబు, ప్రభాకర్, డా. సుదర్శన్, నాయుడు, రాజశేఖర్, శ్రీకాంత్, బుడుగు తిరుపతి రెడ్డి, బసవరాజు, నందు, సాగర్ చౌదరి, లడ్డు, విజయ్, గణపతి, బీ. మణెమ్మ, విజయ్ కుమార్, దిలీప్, ఆనంద్ చౌదరి, సరోజ రెడ్డి, యాదయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ఎలక్ట్రికల్స్ మరియు సానిటరీ షాప్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లాప్రతినిధి( అక్షర కలం) ఆగస్టు 11 :**

సోమవారం భూపాలపల్లి జిల్లా గణపూర్ మండల కేంద్రములో వర్ష ఎలక్ట్రికల్స్ మరియు సానిటరీ షాప్ ను కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో మంచి సంబంధాలు పెంపొందించుకుని వ్యాపారములో మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్... 65 కేసులు నమోదు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 65 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో శని, ఆదివారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 16 కార్లు, 10 ఆటోలు, 39 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గత వారం రోజుల్లో 32 సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఆగస్టు 14 నుంచి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**







**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర లేడిస్ హస్టల్ నందు నివాసం ఉంటున్న డి. వెంకటమ్మ తన భర్త కలెక్టర్ కార్యాలయంలో స్వీపర్ గా పని చేసేవారని, 2023 సంవత్సరంలో మరణించారని, తన భర్త రికార్డులు పరిశీలించి స్వీపర్ గా పని చేసినట్లు ధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామంలోని హైస్కూల్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు తనను ఎటువంటి కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని తనకు మళ్ళీ స్వీపర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మాంగ్య తమ సర్వే నెంబర్ 189/2/1 లో ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద పట్టా చేయలేదని, తన పేరు మీద పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు చిన్న వయస్సులో పోలియో రావడం వలన వంద శాతం శారీరక వైకల్యం ఉందని, తనకు సొంత ఇళ్ళు లేదని, 70 గజాల భూమి ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రఘునాధపాలెం మండలం పువ్వాడనగర్ కు చెందిన షేక్ బీబమ్మ, కట్ట మోహన్ దుర్గా, నల్ల నీలవేణి తమ గ్రామంలో 129 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, 126 మంజూరు పత్రాలు పంపిణీ చేశారని, తమ 3 పేర్లు జాబితాలో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మంజూరు పత్రాలు అందించలేదని, తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని కోరగా ఎంపిడిఓ కు రాస్తూ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు

**కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు.**
**వ్యవసాయ సాగుకు జిల్లా అనుకూలం.**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**
**ఫామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ.**
**వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం.**
**మంత్రి సీతక్క.**



**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం) ఆగస్టు 11 :**

ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.





మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్సీ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తో పాటు జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతుల పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఎమ్మెస్ ఓ బి జి ఫలితాల్లో నర్సంపేట వైద్య విద్యార్థి ప్రతిభ



అక్షర కలం ( నర్సంపేట11 ఆగస్ట్)

రాష్ట్రంలో ఇటీవల వెలువడిన ఎమ్మెస్ ఓబిజి ఫలితాల్లో నర్సంపేట కు చెందిన వైద్య విద్యార్థి డాక్టర్ పొనుగోటి భావన తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. వివరాల్లోకి వెళ్తే నర్సంపేట పట్టణానికి చెందిన మమత హాస్పిటల్ వైద్యులు డాక్టర్స్ పొనుగోటి భారతి గోపాల్ ల కూతురు డాక్టర్ పొనుగోటి



భావన హైదరాబాదులోని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు రీసెర్చ్ సెంటర్ నాగోల్ లో ఎమ్మెస్ ఓ బి జి వైద్య విద్యను అభ్యసిస్తుంది. ఇటీవల వెలువరించిన ఫలితాల్లో భావన కామినేని మెడికల్ కళాశాలలలో ఓవరాల్ గా ప్రథమ స్థానాన్ని రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా కామినేని వైద్య కళాశాల యాజమాన్యం భావనను శాలువాతో సత్కరించి మెమొంటో అవార్డు అందించి, భావన తల్లిదండ్రులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాన్ని సాధించిన భావనను కామినేని వైద్య కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వసుంధర శశిధర్ కళాశాల మెడికల్ సూపరెండెంట్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ పావని, అధ్యాపకులు తోటి వైద్య విద్యార్థులు, నర్సంపేట ఏమి అధ్యక్షులు డాక్టర్ బి.ఎం.జేయుడు డాక్టర్ ఉదయ్ సింగ్ డాక్టర్ రాజారాం తో పాటు పలువురు వైద్యులు,నర్సంపేట విద్యాసంస్థల అధినేతలు నర్సంపేట ప్రాంత పుర ప్రముఖులు తదితరులు బావనను అభినందించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి - కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర కలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 40 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో



కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అందిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజావాణిలో అందిన ప్రతీ దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి, ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యేవరకు



ఫాలోఅప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం ) ఆగస్టు 11:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు.జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామనిమంత్రి పేర్కొన్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల కడుపులో ఉండే నులిపురుగుల నివారణకు తప్పనిసరిగా అల్బెండ జోల్ మాత్రలు వేయించాలి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :

ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెండ జోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. పిల్లల్లో మానసిక, శారీరక పెరుగుదలకు తప్పనిసరిగా ఆల్బెండజోళ్ మాత్రలు వేయించాలని అన్నారు."జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని" పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోళ్ మందులు తినిపించారు.కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల పిల్లల్లో ఎదుగుదల ఆగిపోతుందని ,ఇది రక్తహీనతతో పాటు, కడుపునొప్పి, ఇతర రకాల నొప్పులకు, మానసిక వైకల్యానికి దారి తీసే ప్రమాదం ఉందని, ఎత్తు, బరువు మూర్తిమత్వం ఎదుగుదల ఉండదని, అందువల్ల ఒకటి నుండి 19 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని చెప్పారు. ఆల్బెండజోళ్ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని, భోజనం తర్వాత ఈ మాత్రలు వేసుకోవాలని, జిల్లాలో 19 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికీ నూటికి నూరు శాతం ఆల్బెండజోళ్ మాత్రలు వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీల ఆధ్వర్యంలో డాక్టర్ల పర్యవేక్షణలో ఈ మాత్రలు వేయటం జరుగుతుందని, అందువలన ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, మాత్రలు వేసుకున్న తర్వాత 30 నిమిషాలు పరిశీలనలో ఉంచడం జరుగుతుందని ,ఎవరికైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే తక్షణమే వైద్యుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు ఆల్బెండజోళ్ వేయించాలన్నారు. గతంలో ప్రభుత్వం సంవత్సరానికి రెండుసార్లు ఈ మాత్రలను వేసేదని, ఇప్పుడు సంవత్సరంలో ఒకసారి మాత్రమే వేస్తున్నందున ఎట్టి పరిస్థితులలో ఈ మాత్రలు వేసుకోవడం తప్పిపోకుండా చూడాలని, ప్రభుత్వం చేస్తున్న ఈ పనికి పిల్లలతో పాటు,



తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఆల్బెండజోళ్ మాత్రలు తీసుకోవాలని, దీని వల్ల రక్తహీనత వంటివి రాకుండా ఉంటాయని , నులిపురుగులు మానసికంగా ఎదగనీయకుండా చేస్తాయని అందువల్ల ఈ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.కాగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లాలో మూడు లక్షల 86,134 మంది 1-19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నది లక్ష్యం. ఇందులో 2093 అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు ,1552 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు, 404 ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థులకు ,13 జూనియర్ కళాశాలలు, 61 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ఐదు టెక్నికల్ కళాశాలలో, 11 ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు ఈ మాత్రలు ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నది. ఇందుకుగాను జిల్లాకు 4 లక్షల 15800 ఆల్బెండజోళ్ మాత్రలు వచ్చాయి. నులిపురుగుల మాత్రల పంపిణీ సవ్యంగా నిర్వహించేందుకుగాను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా వేయించేందుకు చర్యలు తీసుకోవడం




జరిగింది. ఇందుకుగాను ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సైతం ఏర్పాటు చేయడమే కాకుండా, విద్యాశాఖ ,మహిళ శిశు సంక్షేమ ,ఇతర శాఖల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది.ఏదైనా కారణం చేత 11 న ఆల్ బెండ జోల్ మాత్రలు వేయించుకొనని పిల్లలు ఈ నెల 18 న నిర్వహించే మాప్ అప్ కార్యక్రమంలో మాత్రలు వేయించుకోవచ్చు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ , రవి,రేణుక, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతి రావ్, ఇతర అధికారులు ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు పార్లమెంట్ లో చట్టం చేయాలి- సిపిఎం నిరసన

**నల్లగొండ: అక్షర కలం/ ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్లో చట్టం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో కులగలన చేపట్టి 56% ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు పార్లమెంటులో ఆమోదింపజేసి చట్టం చేయడానికి బిజెపి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు మైనార్టీలకు రిజర్వేషన్లు వర్తింప చేస్తున్నారని కుంటి సాగుతూ ఆపడం సరికాదని అన్నారు ముస్లింలలో దూదేకుల ఫకీరు రాయి కొట్టే కాశవారు అనేక సంవత్సరాలు నుండి బీసీలుగా ఉన్నారని అన్నారు వారిని బుచిగా చూపించి బీసీలకు రిజర్వేషన్లు లేకుండా చేయాలని కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర మంత్రులు పార్లమెంట్ సభ్యులను నిలదీయాలని పర్యటన సందర్భంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు బిజెపి తమ ద్వంద వైఖరి మానుకొని ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ఏకపక్షంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో వెళ్లకుండా ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ దండెంపల్లి సరోజ అవుట రవీందర్, నాగరాజు విష్ణుమూర్తి లక్ష్మణ్ లక్ష్మీపతి దూదిమెట్ల వెంకన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..



**అక్షర కలం ఆగస్టు 11 సూర్యాపేట జిల్లా ప్రతినిధి...**

సూర్యాపేట నియోజకవర్గం ఆత్మకూర్ (ఎస్) మండల పరిధిలోని శెట్టిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి – లక్ష్మీ ల కుమారుడు నరేష్ రెడ్డి – హారిక ల వివాహ వేడుక నెమ్మికల్ వందన ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమములో నూతన వదు వరులను ఆశీర్వదించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..

## మార్కెట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం.. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**అక్షర కలం ఆగస్టు 11 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో యార్డులో పనిచేస్తున్న కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 58 సంవత్సరాలు దాటిన కార్మికులను తిరిగి పనులలో తీసుకోవద్దని నిబంధన ఉన్నప్పటికీ వారిని తిరిగి పనులు చేసుకునేలా అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గార్లకు విన్నవించినట్లు తెలిపారు.త్వరలో ఈ అంశంపై సానుకూల సమాచారం రానున్నట్లు తెలిపారు.యార్డులో పనిచేస్తున్న మహిళలకు మరుగుదొడ్లు, కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేసేందుకు పాలకవర్గం తీర్మానం చేశారు చెప్పారు. దడువాయిలకు గుర్తింపు కార్డులు అందజేసే విషయంపై త్వరలోనే కమిటీ నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనంతరం యార్డులో పనిచేస్తున్న 875 మంది కార్మికులకు దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి ఫసియోద్దీన్ (ముక్రం), మార్కెట్ డైరెక్టర్లు ధారవత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, దాసరి తిరుమలరావు, మెడిమేలపు దామోదర్ రెడ్డి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని పెద్ద వెంకన్న, చిన్నోజు నర్సింహా రావు, అబ్దుల్ కరీం, వుప్పల సత్యనారాయణ, మార్కెట్ సిబ్బంది, దాడువాయిలు, హమాలీలను, అడితి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగా మద్యం తాగడం, డిజె ఉపయోగంపై పోలీస్ ఫోకస్.

**అక్షర కలం/ ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు అన్నారు.




సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి గారు మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.బహిరంగంగా మద్యం తాగడం పై, డిజెల వినియోగంపై ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయి, ఇబ్బందులు కలుగుతున్నాయి అని ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తున్నారు, ప్రజలకు ఇబ్బంది కలేగా బహిరంగంగా మద్యం తాగినా, %ణజీ% లు ఉపయోగించిన కఠిన చర్యలు తప్పవు అని ఎస్పి గారు హెచ్చరించారు. వీటిపై పోలీసు నిఘా ఏర్పాటు చేశాము నిభందనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం అన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై, శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి...





**హైదరాబాద్ /అక్షర కలం**

హయత్ నగర్ , మునగానూరు పట్టణంలో రామానుజ నగర్ లో ధనావత్ నరేందర్ –శారద గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై, శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు.

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై పోరాడుదాం ...పీవైఎల్

**అక్షర కలం / అశ్వారావుపేట :**

ప్రగతిశీల యువజన సంఘం పీవై ఎల్ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి నుండి యువత భవిష్యత్తును కాపాడుకుందాం అంటూ బైక్ ర్యాలీ 50 మందితో వినాయక పురం నుండి అశ్వారావుపేట పాత ఎంపిడిఓ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కారం మల్లేష్ అధ్యక్షత వహించారు. ప్రగతి శీల యువజన సంఘం పీవై ఎల్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి బాడిస లక్ష్మణ్ రావు మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి మత్తు ఉచ్చులోకి వెళ్లబోకు నీ భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలి యువతా మేలుకో డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మనకు వద్దు దూరంగా ఉండు ఆరోగ్యానికి దగ్గరగా ఉందాం అని వారు యువతకు పిలుపు ఇస్తూ అలాగే యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాలు డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని వారు అన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరులై పారుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తులో పడి యువత అత్యాచారాలకు, దొంగతనాలకు ఒడిగడుతున్నారన్నారు. పీవై ఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును కాపాడాలి, యువత డ్రగ్స్, గంజాయిలు, మద్యం మత్తు పదార్థాలకు బానిస అవుతున్న కాపాడాలని యువతను చైతన్యం నింపుతూ డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాల వంటి మత్తు పదార్థాల నుండి యువత భవిష్యత్తు గురించి ఆలోచించాలి. డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మనకు వద్దు మన ఆరోగ్యాన్ని కాపాడాలని యువతకు పిలుపు ఇస్తూ నూరేళ్ళ జీవితాన్ని డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు మత్తులో మీ కుటుంబాన్ని రోడ్డున పడవేయకు డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కాలు తీసుకుంటే నువ్వే కాదు నీ కుటుంబం కూడా ప్రమాదంలో పడుతుంది డ్రగ్స్, గంజాయి నిర్మూలన మనందరి బాధ్యత, మాదక ద్రవ్య నిర్మూలన మనందరి బాధ్యత అని వారు తెలిపారు. సి పి ఐ యంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ సి పి ఐ యంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీవై ఎల్ మండల నాయకులు కొమరం లక్ష్మణ్ రావు, తెల్లం సత్యం, మడివి నాగేశ్వరావు, సోడెం రాంబాబు, సోడెం గంగరాజు, కొడె దుర్గారావు, తెల్లం వెంకయ్య, మడివి ముత్యాలు, కంగాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...

**నల్లగొండ, అక్షర కలం ప్రతినిధి :**

మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను,ఇతర ప్రభుత్వ సంస్థలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. వారి పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను తరచు ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడమే కాకుండా, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షిస్తూ మండలాల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని ప్రభుత్వ కార్యక్రమాలు, సంస్థలను తనిఖీ చేసినప్పుడే ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుందని, అందువల్ల ఇకపై తప్పనిసరిగా ప్రతి ప్రత్యేక అధికారి రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలతో పాటు, ఇతర సంస్థల ను సందర్శించి ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు తీరును తప్పనిసరిగా తనిఖీచేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల సందర్శన సందర్భంగా సీజనల్ వ్యాధుల





తో పీహెచ్సీలకు వస్తున్న రోగులు ,అందిస్తున్న సేవలు, మందుల అందుబాటు వంటి వివరాలను చూడాలని చెప్పారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ,జిల్లా అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పై రూపొందించిన "హర్ ఘర్ తిరంగా హార్ ఘర్ స్వచ్ఛత" గోడపత్రికను ఆవిష్కరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు,ఇంచార్జ్ డి ఆర్ ఓ నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,ఆర్ డి ఓ లు రమణారెడ్డి, శ్రీదేవి ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నాగమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**అక్షర కలం/భద్రాద్రి, కొత్తగూడెం:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన నిబద్ధత, సేవా భావం మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955